# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..

సోమవారం 16 జూన్ 2025 హైదరాబాద్








# ఓరి దేవుడా!

## గణపతి విగ్రహానికి విద్యుత్ షాక్!

### కోరుట్లలో విషాదకర ఘటన

- 9 మంది కార్మికులకు తీవ్రగాయాలు
- మార్గమధ్యంలో ఇద్దరు మృతి
- మరో ఇద్దరి పరిస్థితి విషమం
- స్పందించని ఎస్ఐ శ్రీకాంత్
- కొందరు జగిత్యాల ఏరియా ఆసుపత్రికి.. ఇంకొందరు హైదరాబాద్ ఆసుపత్రికి తరలింపు
- బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జీవన్ రెడ్డి, జువ్వాడి
- సంఘటనా స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



**నేటి సాక్షి, కోరుట్ల/జగిత్యాల క్రైం (రాధారపు నర్సయ్య/సల్ల మహేష్):** జగిత్యాల జిల్లా కోరుట్లలో ఆదివారం ఘోరప్రమాదం జరిగింది. పట్టణ శివారులోని 'వినాయక విగ్రహాల తయారీ కేంద్రం వద్ద.. తయారీలో ఉన్న 13 ఫీట్ల భారీ 'పచ్చి గణపతి విగ్రహాన్ని' ఎండలో ఆరబెట్టే క్రమంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యింది. ఈ విషాదకర ఘటనలో 9 మంది కార్మికులు విద్యుత్ షాక్ తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. స్థానికులు హుటాహుటిన 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. మార్గమధ్యంలోనే ఇద్దరు మృతి చెందిన సంఘటన సంచలనం సృష్టించింది.

### అసలెలా జరిగింది?

కోరుట్ల పట్టణ శివారులోని 'జీ.ఎస్.గార్డెన్' వద్ద ఇవతలి రోడ్డు పక్కన షెడ్డులో తయారు చేసిన 'పచ్చి గణపతి విగ్రహాన్ని'..ఆ రోడ్డుకు అవతల ఉన్న మరో షెడ్డులో ఎండకు ఆరబెట్టేందుకు తీసుకెళ్లే క్రమంలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కాగా, విగ్రహాల తయారీ షెడ్డు ముందే 33/11.కే.వీ కొండ్రికర్ల లైన్ తీగలు ఈ 'గణపతి విగ్రహానికి' తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అదే క్రమంలో ఆ విగ్రహాన్ని పట్టుకుని ఉన్న 10 మంది కార్మికులకు కరెంట్ షాక్ తగిలింది. ఇందులో 9 మంది కార్మికులు తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే గిలగిలాకొట్టుకుంటూ కుప్పకూలారు.

### స్పందించని ఎస్ఐ శ్రీకాంత్

ఆ పరిసర ప్రాంతంలో ఉన్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించేందుకు స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ కు పదుల సంఖ్యలో కాల్ చేసినా.. రెస్పాండ్ కాకపోవడంతో.. వెంటనే సిఐ.సురేష్ బాబుకు ప్రమాద సమాచారం అందించారు. ఆయన వెంటనే రెస్పాండై సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. వెంటనే స్థానికులు.. వైద్యసిబ్బంది సాయంతో క్షతగాత్రులను 108 తోపాటు..ఇతర ప్రైవేటు అంబులెన్స్ లలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందిస్తున్న సమయంలో పరిస్థితి చేయి దాటిపోతుండడంతో వారందరినీ జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### వెళ్తున్న తోవలోనే ఇద్దరు మృతి

కాగా.. మెరుగైన చికిత్స కోసం జగిత్యాల వెళ్లి మార్గమధ్యంలోనే 'బాలాజీ కళా ఆర్ట్స్' యజమాని..ప్రకాశం రోడ్డుకు చెందిన అల్వాల్.వినోద్..ఆయనతో పాటు ఏస్కోనిగుట్ట కాలనీకి చెందిన నెల్లుట్ల. బంటి సాయికుమార్ లు మృతి చెందారు. మిగితా.. గాయపడిన వారు అల్వాల వినోద్, అల్వాల నితిన్, వెంకట్ రెడ్డి, శంకర్, నెల్లుట్ల కృష్ణ, సాయినాథ్(మహారాష్ట్ర), హనుమంతు(మహారాష్ట్ర), ఆకాష్(యూపీ), రోషన్(యూపీ), మొహ్మద్ యూనుస్ ఖాన్ లుగా గుర్తించారు. వీరు బతుకు దెరువుకోసం ఇతర రాష్ట్రాల నుంచి గణేష్ విగ్రహాల తయారీకి పనిలో కుదిరినట్టు సమాచారం. కాగా, వీరి పరిస్థితి విషమించడంతో మరింత మెరుగైన వైద్యం కోసం వారిని హైదరాబాద్ కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ.సురేష్ బాబు తెలిపారు. ఈ విషాదకర ఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది.

### జగిత్యాల ఎస్పీ సీరియస్.?

కోరుట్ల నుంచి మెట్ పల్లి వెళ్లే జాతీయ రహదారి పక్కన గల 'వినాయక విగ్రహాల తయారీ కేంద్రం' వద్ద ఆదివారం జరిగిన ఘోర విద్యుత్ ప్రమాదంపై జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ తయారీదారులపై సీరియస్ అయ్యారు. భారీ విగ్రహాల తయారీపై షెడ్డు ముందే ఉన్న విద్యుత్ వైర్ల గురించి.. విద్యుత్ శాఖాధికారుల అనుమతులు.. మున్సిపల్ అధికారుల అనుమనుతులపై ఆరా తీశారు. తయారీదారుల వివరాలు..యజమానుల వివరాలపై కూడా ఆరా తీశారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించి..ఘటన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### గాయపడిన వారికి కలెక్టర్ పరామర్శ

కోరుట్ల పట్టణ మెట్ పల్లి రోడ్డులో గల బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో 9 మంది గాయపడి.. ఇద్దరు మృతిచెందగా, మిగిలిన వారు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

సమాచారం అందుకున్న వెంటనే మృతదేహాలను, గాయపడిన వారిని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, పరామర్శించారు. బాధిత కుటుంబలకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య. సహాయం చేయాలనీ అధికారులను ఆదేశించారు . ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటమని హామీ ఇచ్చారు.

### మృతుల కుటుంబాలకు రూ.5.లక్షల ఎక్స్.గ్రేషియా

కరెంట్ షాక్ తో మృతి చెందిన అల్వాల్ వినోద్, నెల్లుట్ల సాయికుమార్ కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటిస్తున్నట్టు జువ్వాడి నర్సింగ్ రావు తెలిపారు. ఆయన ఎంఎల్సీ జీవన్ రెడ్డి.. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌లతో కలిసి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు.



## బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

### ఉస్మానియా వెళ్లిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్ల గణేష్ విగ్రహాల తయారీలో షార్ట్ సర్క్యూట్ లో గాయపడ్డ యువకులను హైదరాబాద్ లోని ఉస్మానియా హాస్పిటల్ లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్‌కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. ఆదివారం కోరుట్ల లో గణేష్ విగ్రహాల తయారీ దగ్గర షార్ట్ సర్క్యూట్ లో గాయపడి హైదరాబాద్ లోని ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న యువకులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్‌కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. డాక్టర్స్ తో మాట్లాడి యువకులకు మెరుగైన చికిత్స అందించలని కోరారు. ఈ ఘటనలో మృతి చెందిన వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.





## కూడు పెట్టిన దేవుడే.. కాటికి తీసుకెళ్లాడు!

### 'ఫాదర్స్-డే' రోజే విషాదంలి



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్లలో 'ఫాదర్స్-డే' రోజే విషాదం నెలకొంది. కోరుట్ల-మెట్ పల్లి జాతీయ రహదారి పక్కన గల 'బాలాజీ కళా ఆర్ట్స్' ముందు 33/11 కేవీ లైన్ కరెంట్ వైర్లకు.. తయారీలో ఉన్న 'పచ్చి గణపతి విగ్రహాన్ని' ఎండలో ఆరబెట్టే [illegible] తరలిస్తుండగా..విగ్రహానికి తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్ అయ్యింది. అప్పుడు ఆ విగ్రహాన్ని పట్టుకుని ఉన్న తయారిదారుల యజమాని 'అల్వాల.వినోద్' విద్యుత్ షాక్ కు గురయ్యారు. అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యంలో 108 లోనే ప్రాణాలు విడిచాడు.

### 'ఫాదర్స్-డే' రోజే నాన్న 'పోయాడు'!

ఈ ఘోర విద్యుత్ ప్రమాదం 'ఫాదర్స్-డే' రోజే జరిగడం విషాదకరం. 'హ్యాపీ ఫాదర్స్ డే డాడీ' అని తల్లి వర్షిణి ఫోన్ లో వినోద్ కూతుళ్ల ప్రణయ..శ్రీయాన్షిలు వాట్సాప్ లో 'స్టేటస్'గా పెట్టుకోవడం విశేషం. అయితే..ఫాదర్స్-డే నాడే ఆ ఇద్దరు చిన్నారి కూతుళ్లు 'నాన్నను కోల్పోవడం' పలువురిని కంటతడి పెట్టించింది.! గణపతి దేవుడు..తన విగ్రహాల తయారీ ద్వారా ఆ కుటుంబానికింత తిండిపెట్టడంతోపాటు తనతో పాటే..వెంట తీసుకెళతాడని ఊహించని ఆకుటుంబం గుండెలవిసేలా రోదిస్తూ..ఆ దేవునింట్ల 'ఐద్దోశిల్ల మన్నువోస్తున్నరు..దేవుడా నిజంగా 'నువున్నావాని'!

